సాక్షి
తూర్పుగోదావరి
శుక్రవారం । 19 । ఏప్రిల్ । 2024



రావులపాలెంలో ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం జగన్. చిత్రంలో ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి



రాజమహేంద్రవరంలో అశేష ప్రజానీకానికి సీఎం జగన్ అభివాదం. చిత్రంలో మంత్రి వేణు, ఎంపీ మార్గాని భరత్‌రామ్, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్



రావులపాలెంలో జరిగిన మేమంతా సిద్ధం బస్సు యాత్రకు అశేషంగా తరలివచ్చిన ప్రజల్లో ఓ భాగం

వరద వేళ పోటెత్తే గోదారి ఇరు తీరాలనూ ఒరుసుకుంటూ ప్రవహించినట్టు.. తమ అభిమాన నేత కళ్ల ముందుకు వచ్చిన వేళ.. **జన ప్రవాహం** 'మేమంతా సిద్ధం' అంటూ ఉరకలెత్తింది. మునుపెన్నడూ.. **ఎవ్వరూ** ఊహించని.. చూడని రీతిలో.. గడప గడపకూ ప్రభుత్వ **సేవలను** తీసుకుని వచ్చిన జన నేతను నేరుగా కలవాలని గడప **గడప నుంచి జన** వాహిని తరలివచ్చింది. పుట్టింది మొదలు పుట్టెడు కష్టాలు **అనుభవిస్తున్న** తమకు అడుగడుగునా ఆర్థిక చేయూతనందిస్తూ.. బా**ధల నుంచి గట్టెక్కి**స్తూ.. తమ బతుకుల్లో సరికొత్త వెలుగులను ప్రసరింప**జేస్తున్న ప్రియ** నేతను ప్రత్యక్షంగా చూడాలని అశేషం జనం ఉవ్విళ్లూ**రారు. విద్యారం**గాన్ని సరికొత్తగా తీర్చిదిద్ది.. ఖరీదైన వైద్యసేవలను సైత**ం చేరువ చేసి..** అరుదైన జబ్బు వచ్చి.. బతకడమే కష్టమనుకున్న వారిపై **మానవత్వంతో** స్పందించి, సరికొత్త ఊపిరి పోసి.. యువత స్వయం **ఉపాధికి చేయూతని**చ్చి.. ఉద్యోగాలు కల్పించి.. సంక్షేమాన్ని సరికొత్త పుం**తలు తొక్కించి..** అభివృద్ధిని గడప ముంగిటకే చేర్చిన.. ఆ జనప్రియ నేత.. **వైఎస్సార్ సీపీ** అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉమ్మ**డి తూర్పు గోదావరి** జిల్లాలో అడుగు పెట్టిన వేళ.. ప్రతి రహదారీ జనగోదా**రిని తలపించింది.** ఎన్నికల ప్రచారంలో భాగంగా 'మేమంతా సిద్ధం' పేరిట సీఎం జగన్ నిర్వహిస్తున్న బస్సు యాత్రకు అడుగడుగునా అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ములు.. ఇలా ప్రతి ఒక్కరూ అశేషంగా తరలివచ్చి, అపూర్వ స్వాగతం పలికారు. దారి పొడవునా పలువురు తమ కష్టాలను నేరుగా సీఎం జగన్‌కు చెప్పుకొని సాంత్వన పొందారు. భవిష్యత్తుపై భరోసా అందుకున్నారు. విపక్షాల దుష్టపన్నాగంతో జరిగిన హత్యాయత్నం నుంచి క్షేమంగా బయటపడి.. ఓవైపు రాయి దాడితో తగిలిన గాయం బాధ పెడుతున్నా.. చెక్కు చెదరని చిరునవ్వుతో సీఎం జగన్.. 17వ రోజైన గురువారం తన బస్సు యాత్రను 'జైత్రయాత్ర'లా కొనసాగించారు.

ఉప్పొంగిన జనగోదారి

- కోనసీమ ముఖద్వారం రావులపాలెం నుంచి రాజానగరం వరకూ అడుగడుగునా జన ప్రవాహం
- అభిమాన నేతకు హారతులు పట్టిన మహిళలు
- కిక్కిరిసిపోయిన పలు కూడళ్లు
- ఎండను సైతం లెక్క చేయకుండా సీఎం జగన్ బస్సు యాత్రకు పోటెత్తిన జనం

సాక్షి ప్రతినిధి, కాకినాడ: గోదావరి తీరంలో జన గోదారి ఉప్పొంగింది. కోల్‌కతా–చెన్నై జాతీయ రహదారి జన జాతరను తలపించింది. పల్లెల నుంచి పట్టణాల వరకూ తరలివచ్చిన జన సందోహంతో రహదారులన్నీ కిక్కిరిసిపోయాయి. నడినెత్తిన సూరీడు 43 డిగ్రీల ఉష్ణోగ్రతతో నిప్పులు చెరుగుతున్నా లెక్క చేయకుండా మహిళలు, వృద్ధులు, చిన్నారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూడాలని, ఆయనతో మాట కలపాలని రోడ్డుకు ఇరువైపులా బారులు తీరారు. ఆయనకు అపూర్వంగా స్వాగతం పలికారు. బస్సు యాత్ర నిడదవోలు, కొత్తపేట, రాజమహేంద్రవరం రూరల్, రాజమహేంద్రవరం సిటీ, రాజానగరం నియోజకవర్గాల మీదుగా అనపర్తి నియోజకవర్గం ఎస్‌టీ రాజాపురం వరకూ సాగింది. వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం వైఎస్ జగన్ చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర 17వ రోజైన గురువారం పశ్చిమ గోదావరి జిల్లా తణుకు శివారు తేతలి నుంచి తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం పెరవలి, ఖండ్రిగ, అన్నవరప్పాడు వశిష్ఠ గోదావరి వంతెన మీదుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోకి ప్రవేశించిన వేళ జనం వరద గోదావరిలా పోటెత్తారు. ఈతకోట, గోపాలపురంలలో దళిత మహిళలు, యువకులు జై జగన్ అంటూ పార్టీ పతాకాలు రెపరెపలాడిస్తూ ఘన స్వాగతం పలుకగా, మహిళలు గుమ్మడికాయలతో దిష్టి తీసి హారతులు పట్టారు.

బారులు తీరిన అభిమానం

రావులపాలెం కళావెంకట్రావు జంక్షన్‌కు వచ్చేసరికి అప్పటికే కోనసీమ జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన జనంతో జాతీయ రహదారి కిక్కిరిసిపోయింది. గోపాలపురం సెంటర్‌లో కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పలువురు దివ్యాంగులను ముఖ్యమంత్రి జగన్ వద్దకు తీసుకువెళ్లి వారి పరిస్థితిని వివరించారు. అక్కడి నుంచి బస్సు యాత్రలో జగన్‌మోహన్‌రెడ్డి కళావెంకట్రావు జంక్షన్‌కు చేరుకునే సరికి భానుడి భగభగలను సైతం లెక్క చేయకుండా నలుదిక్కులా ఎటుచూసినా సీఎంను చూసి పులకించిపోయిన జనమే కనిపించారు. రావులపాలెం సెంటర్‌లో జన గోదావరి నుంచి ఎంతో కష్టపడి దాటుకొని బస్సు యాత్ర జొన్నాడ జంక్షన్‌కు వెళ్లాల్సి వచ్చింది. రావులపాలెం సెంటర్‌లో జాతీయ రహదారికి ఇరువైపులా ప్రజలు జై జగన్.. జై జగన్ అంటూ నినాదాలు ఇస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. తమ అభిమాన నేత కోసం బారులు తీరిన పసిపిల్లలు, తల్లులు సహా, అక్కచెల్లెమ్మలు, అవ్వాతాతలు, అన్నదాతలు బస్సు వెంట పరుగులు తీశారు. కిలోమీటర్ల మేర ముఖ్యమంత్రితో పాటు యువత కదలి వచ్చింది. జొన్నాడ జంక్షన్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి అక్కడి నుంచి మూలస్థానం క్రాస్, చెముడులంక, మడికి జంక్షన్, పొట్టిలంకకు చేరుకున్నాక బస్సు యాత్ర భోజన విరామానికి కొద్దిసేపు ఆగింది. ఆ సమయంలో నర్సరీ రైతులు సీఎంకు తమ సమస్యలపై విజ్ఞాపన అందచేశారు. కడియపులంక వద్ద జనం పూలాభిషేకంతో స్వాగతం పలికారు.

జాతీయ రహదారిపై జన వాహిని

సాయంత్రం వేమగిరి జంక్షన్‌కు వచ్చేసరికి వాతావరణం చల్లబడటంతో జగన్‌ను చూసేందుకు ప్రజలు ఉత్సాహంతో ఉరకలెత్తారు. వేమగిరి పరిసర ప్రాంతాల నుంచి ఎడ్లబళ్లపై తరలివచ్చిన రైతులు, మహిళలు గుమ్మడికాయలతో దిష్టి తీసి, హారతులు పట్టారు. అదే జంక్షన్‌కు వలంటీర్లు తరలివచ్చి జగన్‌ను మరోసారి సీఎం చేయడానికి తాము సిద్ధం అంటూ రోడ్డుకు ఇరువైపులా ప్ల కార్డులతో నిలబడి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వేమగిరి జంక్షన్‌లో జాతీయ రహదారికి ఒకవైపు కడియం, జేగురుపాడు రోడ్డు, మరో వైపు ధవళేశ్వరం రోడ్డు జన సందోహంతో నిండిపోయింది. ధవళేశ్వరం ఇండస్ట్రియల్ ఏరియాలో మహిళలు పార్టీ రంగులతో కూడిన చీరలతో స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి బొమ్మూరు సెంటర్‌కు వచ్చేసరికి దారిపొడవునా మహిళలు 108 బూడిదగుమ్మడి కాయలతో దిష్టి తీసి మీకు అంతా మంచే జరగాలి, మీరు మరోసారి ముఖ్యమంత్రి కావాలని అభిలషించారు.

10 కిలోమీటర్ల బస్సుయాత్రకు రెండున్నర గంటలు!

రాజమహేంద్రవరం సిటీ ముఖద్వారం మోరంపూడి జంక్షన్‌కు సాయంత్రం 5.34 గంటలకు చేరుకున్న ముఖ్యమంత్రికి నగర ప్రజలు అఖండ స్వాగతం పలికారు. బర్మాకాలనీ, పిడింగొయ్యి, నామవరం, హుకుంపేట తదితర ప్రాంతాల నుంచి తరలివచ్చిన జనసందోహంతో మోరంపూడి జంక్షన్ నిండిపోయింది. మోరంపూడి సెంటర్‌లో రాజమహేంద్రవరం సిటీ అభ్యర్థి, ఎంపీ మార్గాని భరత్‌రామ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేరళ సంప్రదాయ చెండా వాయిద్యాలు, గారడీలు, తప్పెటగుళ్లు ఆకట్టుకున్నాయి. నగరంలోని అన్ని సెంటర్లూ జనంతో కిక్కిరిసిపోవడంతో మోరంపూడి – కాతేరు మధ్య 10 కిలోమీటర్ల బస్సుయాత్రకు రెండున్నర గంటల సమయం తీసుకుంది. మోరంపూడి నుంచి తాడితోట వరకు దారికి ఇరువైపులా మహిళలు, యువత పార్టీ జెండాలతో స్వాగతించారు. షెల్టన్ సెంటర్‌లో రాజమహేంద్రవరానికి మెడికల్ కాలేజీ తీసుకువచ్చిన సీఎం జగన్ సార్‌కు థ్యాంక్స్ అంటూ మెడికోలు ప్లకార్డులతో స్వాగతం పలికారు. ముత్యాలమ్మ గుడి ఏరియాకు చెందిన శ్వాస కోస వ్యాధితో బాధపడుతున్న తారక్ రామ్ ఫ్లెక్సీతో వేచిచూస్తుండగా గమనించిన సీఎం జగన్ తాను కూర్చొన్న సీటు నుంచి లేచి బస్సు మెట్లపై కూర్చుని తారక్‌రామ్ కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిమెట్రీపేట సెంటర్‌లో పాస్టర్స్ ఫెలోషిప్ సంఘ సభ్యులు జగన్‌ను ఆశీర్వదించారు.

యువకుల నృత్యాలు.. కేరింతలు

ఆజాద్‌చౌక్ సెంటర్‌లో ముస్లిం మహిళలు, యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి మళ్లీ మీరే సీఎం కావాలంటూ నినాదాలు చేశారు. అదే సెంటర్‌లో జెండలు జత కట్టడమే మీ అజెండా అంటూ యువకులు ఉత్సాహంగా కేరింతలు కొడుతూ నృత్యాలు చేయగా, చిన్నారులు జగన్ మాస్కులతో సందడి చేయడం ఆకట్టుకుంది. దేవీచౌక్ మీదుగా ఆర్యాపురం గాంధీబొమ్మ సెంటర్‌కు చేరుకునేసరికి లాయర్లు లా నేస్తంతో కోవిడ్‌లో తమ ప్రాణాలు రక్షించారు.. థాంక్యూ సీఎం సార్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించి అభిమానాన్ని చాటుకున్నారు. బస్సుయాత్ర పేపరు మిల్లు వద్దకు వచ్చేసరికి తమ సమస్యలకు పరిష్కారం చూపాలంటూ కార్మికులు సీఎంకు వినతిపత్రం అందచేశారు. పేపరు మిల్లు, మల్లయ్యపేట, కాతేరు గామన్ బ్రిడ్జి మీదుగా బస్సుయాత్ర సాగింది. అప్పటికే దివాన్‌చెరువు, రాజానగరం సెంటర్లలో పెద్ద సంఖ్యలో వేచిచూస్తోన్న జన సందోహానికి అభివాదం చేసుకుంటూ ఏడీబీ రోడ్డు మీదుగా రాత్రి 9.15 గంటలకు అనపర్తి నియోజకవర్గం ఎస్‌టీ రాజాపురం రాత్రి బసకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేరుకున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గురువారం నాటి బస్సు యాత్ర ఆరు నియోజకవర్గాల మీదుగా 85 కిలోమీటర్ల మేర సుమారు 10 గంటల పాటు సాగింది. జనసేన తదితర పార్టీల నుంచి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పలువురు నేతలు జగన్ సమక్షంలో పార్టీలో చేరారు. జనసేన పార్టీ రాజోలు నాయకుడు బొంతు రాజేశ్వరరావు, పి.గన్నవరం మాజీ ఎమ్మెల్యే దివంగత నీతిపూడి గణపతిరావు కుమారుడు గణేష్‌బాబు పార్టీలో చేరారు. బస్సుయాత్రలో ముఖ్యమంత్రి జగన్ వెంట ఆయా నియోజకవర్గాల పార్టీ అభ్యర్థులు మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, మార్గాని భరత్‌రామ్, జక్కంపూడి రాజా తదితరులు ఉన్నారు.



చంటిబిడ్డని ఎత్తుకుని అన్నను చూసేందుకు వచ్చిన మహిళలు

నేడు కాకినాడలో మేమంతా సిద్ధం సభ

- విజయవంతం చేయాలని ప్రజలకు, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు, ఎంపీ అభ్యర్థి సునీల్ పిలుపు
- అచ్చంపేట జంక్షన్ వద్ద సభావేదిక పరిశీలన



మేమంతా సిద్ధం సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కన్నబాబు, ఎంపీ అభ్యర్థి సునీల్

కాకినాడ రూరల్: మేమంతా సిద్ధం బహిరంగ సభ కాకినాడ జిల్లాలోని రూరల్ నియోజవర్గ పరిధిలో అచ్చంపేట జంక్షన్ వద్ద శుక్రవారం జరుగుతుందని, జిల్లా ప్రజలు విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కురసాల కన్నబాబు కోరారు. అచ్చంపేట జంక్షన్ వద్ద ఏడీబీ రోడ్డును అనుకుని ఉన్న సభావేదికను గురువారం సాయంత్రం ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ సభ సాయంత్రం 4 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే సంక్షేమ పథకాలతో పేరొందిన సంక్షేమ రథ సారధిని ఆశీర్వదించాలని కోరారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో కాకినాడ జిల్లాలోనే బహిరంగ సభ జరుగుతోందన్నారు. సభ విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. కార్యక్రమంలో తిమ్మాపురం గ్రామ సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పెదపాటి అమ్మాజీ, వైఎస్సార్ సీపీ మహిళా నేతలు జమ్మలమడక నాగమణి, వర్ధినీడి సుజాత, కురసాల కల్యాణ్ కృష్ణ, ముత్యాల సతీష్ పాల్గొన్నారు. కరప మండలం సిరిగలపల్లిలంక గ్రామం నుంచి విత్తనాల శ్రీను ఆధ్వర్యంలో టీడీపీ సీనియర్ నాయకుడు గుత్తుల నాగేశ్వరరావు, జనసేన నాయకుడు గుత్తుల రాజేష్ తదితరులు కన్నబాబు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు.

సిద్ధం సభావేదిక వద్ద పటిష్ట బందోబస్తు

సీఎం జగన్ పాల్గొననున్న సిద్ధం సభ వద్ద జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ పర్యవేక్షణలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.



రావులపాలెంలో జనప్రవాహం



మోరంపూడి సెంటర్‌లో సీఎం జగన్‌కు స్వాగతం పలుకుతున్న జనంలో ఓ భాగం

క్లుప్తంగా

ఎన్నికల పరిశీలకుల నియామకం

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలకులను నియమించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.మాధవీలత తెలిపారు. ఎన్నికల పరిశీలకులకు అనుసంధానం చేసిన లైజాన్ అధికారులు, అనుబంధ సిబ్బందితో డీఆర్ఓ జి.నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆర్.కృష్ణనాయక్‌లతో కలసి కలెక్టరేట్‌లో గురువారం ఆమె సమీక్షించారు. రాజమండ్రి పార్లమెంటరీ వ్యయ పరిశీలకునిగా జై అరవింద్ (తమిళనాడు); అనపర్తి, రాజానగరం, రాజమండ్రి అర్బన్, రాజమండ్రి రూరల్ నియోజకవర్గాలకు సాధారణ పరిశీలకునిగా కె.బాలసుబ్రమణ్యం (తమిళనాడు); కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాలకు కమల్‌కాంత్ సరోచ్ (అరుణాచల్ ప్రదేశ్) నియమితులయ్యారని వివరించారు. వ్యయ పరిశీలకులుగా అనపర్తి, రాజానగరం, రాజమండ్రి సిటీ నియోజకవర్గాలకు నితిన్ కురైన్; రాజమండ్రి రూరల్, కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాలకు రోహిత్ నగర్‌లను నియమించారని తెలిపారు. అనపర్తి, రాజానగరం, రాజమండ్రి సిటీ, రాజమండ్రి రూరల్, కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాలకు పోలీసు అబ్జర్వర్‌గా బలరామ్ మీనా (గుజరాత్) నియమితులయ్యారన్నారు. ఆయా పరిశీలకులతో లైజనింగ్ అధికారులు, అనుబంధ సిబ్బంది సమన్వయం చేసుకుంటూ పని చేయాలని, అవసరమైన సమాచారాన్ని సంబంధిత రిటర్నింగ్ అధికారులతో సంప్రదించి అందించాలని తెలిపారు.

తొలి రోజు 4 నామినేషన్లు

వైఎస్సార్ సీపీ నుంచి ఇద్దరు.. టీడీపీ నుంచి ఇద్దరు

సాక్షి, రాజమహేంద్రవరం: సార్వత్రిక సమరంలో తొలి ఘట్టం ఆవిష్కృతమైంది. ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ విడుదల చేయడంతో నామినేషన్ల పర్వానికి తెర లేచింది. తొలి రోజు పార్లమెంటరీ అభ్యర్థులు ఎవరూ నామినేషన్ వేయలేదు. కొవ్వూరు నుంచి వైఎస్సార్ సీపీ అభ్యర్థి, గోపాలపురం సిట్టింగ్ ఎమ్మెల్యే తలారి వెంకటేశ్వరరావు, తలారి పరంజ్యోతి ఒక్కో సెట్ చొప్పున నామినేషన్లు దాఖలు చేశారు. నిడదవోలులో వైఎస్సార్ సీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే గెద్దం శ్రీనివాసనాయుడు ఒక సెట్, గోపాలపురంలో టీడీపీ అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు రెండు సెట్ల చొప్పున నామినేషన్లు వేశారు. రాజమండ్రి సిటీ నుంచి టీడీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని ఒక సెట్, ఆమె భర్త, ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్థి వాసు ఒక సెట్ నామినేషన్లు వేశారు. కొవ్వూరు ఎమ్మెల్యే, గోపాలపురం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, హోం మంత్రి తానేటి వనిత శుక్రవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు.



రావులపాలెం సెంటర్‌లో జనవాహినికి అభివాదం చేస్తున్న సీఎం జగన్

జగనన్న యాత్ర.. అభిమాన జాతర



రాజమహేంద్రవరంలో ధన్వంతరీల ధన్యవాదాలు



ఎండను లెక్క చేయకుండా.. జెండాలు చేతబట్టి..



జననేత చూసేందుకు తోసుకుంటూ ముందుకు..

అదిగదిగో జగనన్న



జై జగన్.. జైజై జగన్..



అన్నను చూసిన ఆనందం



జగన్నాథ అభివాదం

నవరత్నాలతో తమ బతుకుల్లో వెలుగులు పొదిగిన జగన్మోహనుడి రాక జనానికి ఏరువాకే అయింది. భగభగ మండే వేసవి ఎండలు గుండెల్లో ఉప్పొంగే అభిమానాన్ని ఏమీ చేయలేకపోయాయి. మేమంతా సిద్ధం బస్సుయాత్ర ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రవేశించింది మొదలు జనం బ్రహ్మరథం పట్టారు. బాణసంచా కాల్చారు. అడుగడుగునా హారతులు ఇచ్చారు. పూలజల్లులు కురిపించారు. గజమాలలతో స్వాగతించారు. తమ నాయకుడి అభివాదానికి ప్రత్యభివాదంగా రెండు చేతులు ఊపుతూ కేరింతలు కొట్టారు. చిరునవ్వులు చిందించే జగనన్న మోమును తమ సెల్‌ఫోన్లలో బంధించి మురిసిపోయారు. పార్టీ జెండాలే తోరణాలుగా, ఫ్లెక్సీలే స్వాగత ద్వారాలుగా దారిపొడవునా వెల్లువెత్తిన అభిమానంతో బస్సుయాత్ర జాతరను తలపించింది.





మేడలెక్కిన అభిమానం



బారులు తీరి.. చెంతకు చేరి..



జనవాహిని కేరింతలు

సాక్షి క్లాసిఫైడ్స్

Automobiles

WANTED

■ Wanted Vehicles : Belero & Equivalent వాహనాలు అద్దె బేసిస్ పైన ప్రముఖ కంపెనీకి 5 సంవత్సరాల లోపు వాహనములు కావలెను ✆ 86885 93200 [B-3320]

Services

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో, ముత్తూట్, మణప్పురం ఏ ఇతర సంస్థలలో తాకట్టులో ఎక్కడ ఉన్నా విడిపించి ఆ రోజు మార్కెట్ రేట్ ప్రకారం కొనబడును. ✆ : 98491 38626 [R-1151734]

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

Wanted

■ రాజమండ్రి, బొమ్మూరు, ప్ర॥ కం॥ ATM's నందు సెక్యూరిటీ గార్డ్సు సె॥ నూ॥ కావలెను. జీ॥ 12-15 వేలు, రూం + భో & మా ఆఫీస్ నందు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. రాజ్ సెక్యూరిటీ, దేవిచౌక్, రాజమండ్రి. ✆ : 93922 69369 [R-430]

■ రోజుకు రూ.2,000/- + భోజనం, టిఫిన్ ఫంక్షన్ జరిగే రోజులలో మాత్రమే. సూపర్‌వైజర్స్ కావలెను. శ్రీదేవి గ్రాండ్ ఫంక్షన్ హాల్, కాకినాడ రోడ్, జి.మామిడాడ. సెల్ : 73966 14017 [R-8]

■ హైదరాబాదులో తుక్కుగూడలో ఫామ్‌హౌస్‌లో పనిచేయుటకు భార్యాభర్తలు ఆంధ్ర వారు కావలెను. వ్యవసాయం తెలిసి ఉండాలి. వయస్సు 40 సం॥లోపు. ✆ : 83096 63070 [R-6662]

■ హైదరాబాదులో కేర్ టేకర్‌గా ఉద్యోగ అవకాశం జీతం 18000+వసతి+భోజనం+ఇన్సూరెన్స్ & సం॥లోపు 22-25వేలు పెరిగే అవకాశం, 20 - 45సం॥ లోపు స్త్రీ/పు అర్హులు. 9381848549 [G-2414]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. మీ పేరు, అడ్రస్ కాల్ / వాట్సప్ చేయగలరు. 90596 63584, 95026 15217. [M-1185033]

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటవాళ్ళు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15000 - 40,000, ఫ్రీ రూమ్+భోజనం, Hyd. Ph: 8317512135 [HA-37]

■ మర్చంట్ నేవీలో ఖాళీలు పురుషుల కోసం డైరెక్ట్ షిప్పింగ్ కంపెనీ ఖాళీలు. విభాగం: ఇంజిన్, డెక్, కుక్. వయసు : 18-28. అర్హత:10వ తరగతి ఉత్తీర్ణత & అంతకంటే ఎక్కువ. Makira Marine Services Pvt. Ltd. Hyderabad (Telangana), Palakkad (Kerala) Ph: 6238686422. [H-778903]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్

నాలుగు లైన్లకు రూ. : 400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra

సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం.
ఫోన్స్: 0883-2483010

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రియుడిపై హత్యాయత్నం



రాజమహేంద్రవరం ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బుచ్చయ్య

దేవరపల్లి: ఒక ప్రియుడి సాయంతో మరొక ప్రియుడిపై హత్యాయత్నం చేసిన సంఘటన తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం యర్నగూడెంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం యర్నగూడెం గ్రామానికి చెందిన ఒక మహిళ ఇద్దరు ప్రియులతో వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. గ్రామానికి చెందిన శీల బుచ్చయ్యతో పాటు మరొక వ్యక్తితో సంబంధం కొనసాగిస్తుండగా ఇద్దరి ప్రియుల మధ్య కక్షలు పెరిగాయి. ప్రియుడు శీల బుచ్చయ్యను అడ్డుతొలగించుకోవడానికి మహిళ మరొక ప్రియుడితో కలిసి పథకం రూపొందించింది. ఈ నెల 16వ తేదీ అర్ధరాత్రి సమయంలో బుచ్చయ్యకు ఫోన్ చేసి ఊరు చివర నిర్మానుష్య ప్రాంతానికి రప్పించింది. అక్కడ మహిళ, మరొక ప్రియుడు కలిసి బుచ్చయ్యపై కత్తితో దాడి చేశారు. కుడికాలు చీలమండ, తలపైన, నరికి తీవ్రంగా గాయపర్చారు. అనంతరం ప్రియుడు, ప్రియురాలు అక్కడ నుంచి పరారయ్యారు. తీవ్రగాయాలతో ఉన్న బుచ్చయ్యను 108 అంబులెన్స్‌లో రాజమహేంద్రవరంలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించినట్టు ఎస్సై కె. శ్రీహరిరావు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

గురుకుల ప్రవేశ పరీక్షకు హాల్ టికెట్ల విడుదల

తుని రూరల్: ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు ఈ నెల 25న పరీక్ష జరుగుతుందని కన్వీనర్, ప్రిన్సిపాల్ సీహెచ్ హేమలత ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. 5, 6, 7, 8 తరగతులు, (ఏపీఆర్ఎస్ సెట్ 2024) విద్యార్థులకు ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. కళాశాలలకు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. అభ్యర్థులు తమ ఐడీ, పుట్టిన తేదీతో ఏపీఆర్ఎస్.ఏపీసీఎఫ్ఎస్ఎస్ వైబ్‌సైట్‌లో హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరిజిల్లాలో అభ్యర్థులు హాల్‌టికెట్లతో పరీక్షా కేంద్రానికి గంట ముందుగా చేరుకోవాలన్నారు.

గంట ముందే హాజరు కావాలి

గోకవరం: ఏపీ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్ష జిల్లా ప్రధాన కేంద్రంలో ఈనెల 25న జరుగుతుందని భూపతిపాలెం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, జిల్లా కోఆర్డినేటర్ బి.రవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 5, 6, 7, 8వ తరగతులకు, జూనియర్, డిగ్రీ కళాశాలలకు అదేరోజు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి ఐదు గంటల వరకు జరుగుతుందన్నారు. పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సంబంధిత వెబ్‌సైట్ ద్వారా హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి గంట ముందే చేరుకోవాలన్నారు.

గోవా మద్యం పట్టివేత

ఆలమూరు: ఆలమూరు నుంచి పెనికేరు వెళ్లే దారిలో ఒక ప్రదేశంలో భారీ స్థాయిలో గోవా మద్యం పట్టుబడింది. స్థానిక ఎస్ఈబీ స్టేషన్‌కు అతి సమీపంలో ఎన్నికల వేళ ఈ మద్యం లభ్యం కావడం సర్వత్రా చర్చనీయాంశమైంది. స్థానిక ఎస్ఈబీ ఎస్సై ఎ.సత్యవేణి గురువారం తెలిపిన కథనం ప్రకారం స్థానిక పెనికేరు రోడ్డులో అక్రమంగా నిల్వ చేసిన మద్యాన్ని తనిఖీలు చేయాలన్న అడిషనల్ ఎస్పీ ఖాదర్ బాషా ఆదేశాల మేరకు ఎన్నికల ప్రత్యేక అధికారుల బృందంతో కలిసి ఈ దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 130 బాక్సులు లభ్యం కాగా అందులో 6,240 మద్యం బాటిళ్లు ఉన్నట్లు గుర్తించారు. వీటి విలువ రూ.7.8 లక్షలు ఉంటుందని ఎస్ఈబీ అధికారులు నిర్ధారించారు. ఈ మేరకు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సత్యవేణి పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి యువకుల మృతి

- పెద్దాపురం నుంచి రామేశంపేట వెళుతుండగా ఘటన
- ఢీకొట్టిన గుర్తు తెలియని వాహనం



బర్రి మాధవకుమార్, లాలం సతీష్ (ఫైల్)



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకులు

పెద్దాపురం: పెద్దాపురం-రాజమహేంద్రవరం ఏడీబీ రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతిచెందగా మరో యువకుడు తీవ్ర గాయాలపాలైన ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అనకాపల్లికి చెందిన లాలం సతీష్ (20), విశాఖపట్టణానికి చెందిన బర్రి మాధవకుమార్ (19), శ్రీకాకుళం జిల్లా చిగురువలసకు చెందిన మరో స్నేహితుడు రామచంద్రరావు ముగ్గురూ పెద్దాపురం పట్టణానికి వచ్చారు. తిరిగి మోటార్ సైకిల్‌పై రామేశంపేటలోని తమ రూముకు వెళుతుండగా వారిని మార్గమధ్యలో గుర్తుతెలియని వాహనం బలంగా ఢీకొట్టంతో మాధవ్, సతీష్ ఇద్దరు యువకులు అక్కడికక్కడే కిందపడి మృతిచెందగా మరో యువకుడు నక్కా, రామచంద్రరావు తీవ్ర గాయాల పాలయ్యాడు. బైక్ నీ ఢీకొట్టిన వాహనం ఘటనా స్థలం నుంచి ఆగకుండా వెళ్లిపోయింది. మృతి చెందిన యువకులు రామేశంపేటలో గది అద్దెకు తీసుకుని ఇంజినీరింగ్ చదువుకుంటున్నారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. ఢీకొట్టిన వాహనం వివరాల కోసం విచారణ చేపట్టారు. క్షతగాత్రుడిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను స్థానిక ఆసుపత్రికి పంచనామా నిమిత్తం తరలించారు. దీనిపై ఎస్సై సురేష్ కేసును నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

చోరీ కేసులో నిందితుడికి నాలుగేళ్ల జైలు

పిఠాపురం: నాలుగు చోరీ కేసుల్లో నేరం రుజువు కావడంతో నిందితుడికి నాలుగేళ్ల జైలు శిక్ష విధిస్తూ పిఠాపురం ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఎం.సుధారాణి గురువారం తీర్పు చెప్పారు. పోలీసుల కథనం ప్రకారం 2021వ సంవత్సరంలో పిఠాపురం పట్టణంలో వరుస దొంగతనాలు జరిగాయి. పిఠాపురం పట్టణంలో సీతయ్యగారితోట, వైఎస్సార్ గార్డెన్స్, లయన్స్‌క్లబ్ ఏరియా, పట్టణంలో ఒక లాడ్జి, భీమ్‌నగర్ వంటి తొమ్మిది చోట్ల వరుస చోరీలు జరిగాయి. దీనిపై నలుగురు బాధితుల ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై బి.శంకరరావు నాలుగు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ కేసుల్లో పెద్దాపురం మండలం ఉలిమేశ్వరానికి చెందిన యండపల్లి సూరిబాబును నిందితుడిగా గుర్తించి అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు. కోర్టులో వాదోపవాదాల అనంతరం నిందితుడిపై నేరం రుజువు కావడంతో సూరిబాబుకు ప్రతి కేసులోను ఒక ఏడాది చొప్పున నాలుగు కేసుల్లోను నాలుగేళ్ల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ఈ కేసుల్లో ఏపీపీ ఆకుల నాగ లీలా రోజా ప్రాసిక్యూషన్ నిర్వహించగా కోర్టు కానిస్టేబుల్ కరీమ్ కోర్టులో సాక్షులను ప్రవేశ పెట్టారు.

యానాంలో నేడు పోలింగ్

యానాం: పుదుచ్చేరి పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో ఉన్న కేంద్రపాలిత ప్రాంతం యానాంలో శుక్రవారం జరిగే మొదటి దఫా పోలింగ్‌కు ఎన్నికల యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. మొత్తం 33 పోలింగ్ బూత్‌లకు ఈవీఎంలు తదితర ఎన్నికల సామగ్రితో సిబ్బంది బస్సులో తరలివెళ్లారు. స్థానిక సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్ నుంచి ఈవీఎంలను తీసుకువెళ్లారు. ప్రైసెడింగ్ ఆఫీసర్, పోలింగ్ ఆఫీసర్లు, వలంటీర్లు, పోలీసుయంత్రాంగం సైతం ఆయా పోలింగ్‌బూత్‌లకు చేరుకున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మునిస్వామి కోరారు. ఎస్పీ రాజశేఖరన్, సీఐ షణ్ముగం తదితరులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారాల్లో

Explore New Dimension to Your Career...
WANTED
PRINCIPAL for DEGREE COLLEGES at Rajamahendravaram, E.G.District.
Qualified candidates with rich experience in academic & administrative wings.
*Preference will be given to Computer Science Graduates.
FACULTIES to teach BCA, BBA, MBA, MCA classes in the following subjects in our Degree Colleges at RAJAMAHENDRAVARAM.
COMPUTER SCIENCE ◆ MANAGEMENT ◆ COMMERCE ◆ BUSINESS ANALYTICS ◆ STATISTICS ◆ ENGLISH ◆ ARTIFICIAL INTELLIGENCE ◆ DATA SCIENCE ◆ TELUGU
DATA SCIENCE Data Mining using 'R' programming, Big Data Analytics using Spark, Data Visualization using Tableau.
CODING TRAINERS Candidates having Good Coding Skills in 'C', Java & Python and having experience in developing Real Time Projects. (Full/Part Time)
LIBRARIANS Experienced M.L.I.Sc. / B.L.I.Sc. candidates with computer knowledge preferable.
◆ ARITHMETIC ◆ REASONING ◆ SOFT SKILLS
OFFICE STAFF ◆ Administrative Officer ◆ Office Superintendent ◆ Receptionist ◆ DTP Operator ◆ PRO (Public Relation Officer)
ATTRACTIVE SALARY FOR DESERVING CANDIDATES
Interested candidates may send their resume to career@aditya.ac.in immediately.
ADITYA DEGREE COLLEGE
Near RTC Complex, RAJAMAHENDRAVARAM.
H.O. KAKINADA | www.aditya.ac.in/degree
Ph: +91 99633 76668, 79978 16664

Explore New Dimension to Your Career...
WANTED
PRINCIPAL for DEGREE COLLEGES at Rajamahendravaram, E.G.District.
Qualified candidates with rich experience in academic & administrative wings.
*Preference will be given to Computer Science Graduates.
FACULTIES to teach BCA, BBA, MBA, MCA classes in the following subjects in our Degree Colleges at RAJAMAHENDRAVARAM.
COMPUTER SCIENCE ◆ MANAGEMENT ◆ COMMERCE ◆ BUSINESS ANALYTICS ◆ STATISTICS ◆ ENGLISH ◆ ARTIFICIAL INTELLIGENCE ◆ DATA SCIENCE ◆ TELUGU
DATA SCIENCE Data Mining using 'R' programming, Big Data Analytics using Spark, Data Visualization using Tableau.
CODING TRAINERS Candidates having Good Coding Skills in 'C', Java & Python and having experience in developing Real Time Projects. (Full/Part Time)
LIBRARIANS Experienced M.L.I.Sc. / B.L.I.Sc. candidates with computer knowledge preferable.
◆ ARITHMETIC ◆ REASONING ◆ SOFT SKILLS
OFFICE STAFF ◆ Administrative Officer ◆ Office Superintendent ◆ Receptionist ◆ DTP Operator ◆ PRO (Public Relation Officer)
ATTRACTIVE SALARY FOR DESERVING CANDIDATES
Interested candidates may send their resume to career@aditya.ac.in immediately.
ADITYA DEGREE COLLEGE FOR WOMEN
Near RTC Complex, RAJAMAHENDRAVARAM.
H.O. KAKINADA | www.aditya.ac.in/degree
Ph: +91 97019 76664, 99639 76665